8లో



## పుర ప్రజలకు గ్రామదేవతల దీవెనలు

ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్


కన్నుల పండువగా పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన


# వరంగల్ వాయిస్

www.warangalvoice.net

Evening Daily

వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 60 శనివారం | 26 ఆగస్టు 2023 | పేజీలు : 08 | వెల రూ. 5





వివరాలు 2లో..

ఓటర్ల జాబితాలో కనిపించని పేర్లు

ఇష్టారాజ్యంగా పేర్ల తొలగింపు

పోలింగ్ కేంద్రాల మార్పుపై జనాల ఆగ్రహం

నోటీసులివ్వకుండానే పేర్లు ఎలా తొలగిస్తారంటూ మండిపాటు

బీఎల్ ఓలతో వాగ్వాదం

కావాలనే తొలగించారంటున్న ప్రతిపక్షాలు

# ఇంటికి వచ్చింది లేదు.. సర్వే చేసింది లేదు

రాష్ట్రంలో ఎన్నికల వేడి రాజుకుంది. డిసెంబర్ తో ప్రస్తుత అధికార పార్టీ పదవీ కాలం ముగియనుంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని అన్ని నియోజకవర్గాల వారీగా చేపట్టారు. అందులో భాగంగా ఇంటింటి సర్వే నిర్వహించాల్సి ఉన్నప్పటికీ అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరించారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇంటికి వచ్చింది లేదు..సర్వే చేసింది లేదు..అంటూ విమర్శిస్తున్నారు. ఎక్కడో నీడ పట్టున కూర్చుండి వీరు ఉన్నారు.. వీరు లేరు అంటూ పలు పేర్లను తొలగించడం వివాదాస్పదంగా మారుతోంది. ఎన్నికలు జరిగిన ప్రతి సారీ ఓటర్ల జాబితాలో తమ పేర్లు లేవంటూ పలువురు పోలింగ్ కేంద్రాల ఎదుట ఆందోళనలు చేపట్టిన సంఘటనలు ఉన్నప్పటికీ వాటి నివారణ చర్యలు చేపట్టకపోవడం శోచనీయం.

- వరంగల్ వాయిస్ ప్రతినిధి

# దర్జాగా రోడ్డు కబ్జా..

## పట్టించుకోని బల్దియా

వరంగల్ సెకండ్ బ్యాంక్ కాలనీ, శాంతి నగర్ లో రోడ్డు కబ్జాకు గురైంది. గత 20 ఏండ్లుగా ఉన్న రోడ్డును దర్జాగా కబ్జా చేస్తున్నా అటువైపు వెళ్లేందుకు మునిసిపల్ అధికారులు జంకుతున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టారీతిగా రోడ్డుపైనే నిర్మాణాలు చేపడుతున్నా పట్టించుకునేవారే కరువయ్యారు. నిరుపేదలు బతుకు దెరువుకోసం రోడ్డుపై చిన్న డబ్బా ఏర్పాటు చేసుకున్నా తమ ప్రతాపం చూపించి తట్టా, పారా ఎత్తుకెల్లే బల్దియా టౌన్ ప్లానింగ్ అధికారులు మిన్నకుండడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

-వరంగల్ వాయిస్, కాశిబుగ్గ

8లో




## సెప్టెంబర్ 19 వరకు ఓటరు నమోదు

అక్టోబర్ ఒకటి నాటికి 18 ఏండ్లు నిండిన వారు అర్హులు

పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక క్యాంపులు

హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

## నాటిన ప్రతి మొక్కను రక్షించండి

అది మన బాధ్యత

వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



2లో




సంవత్సరీకము

స్వస్తిశ్రీ శోభకృత్ నామ సంవత్సర శ్రావణ మాస ఏకాదశి తేది. 27-08-2023 ఆదివారం రోజున కీ.శే. శ్రీ పంతంగి సత్యనారాయణ గారి సంవత్సరీకము జరుపబడును. కావున తామెల్లరు విచ్చేసి మా తండ్రి గారి ఆత్మకు శాంతి చేకూర్చగలరని మా యొక్క ప్రార్ధన.

కీ.శే. శ్రీ పంతంగి సత్యనారాయణ గారు
రిటైర్డ్ ఎండోమెంట్ సూపరింటెండెంట్

కార్యస్థలం : మా స్వగృహం, 16-2-117, SRR తోట, కరీమాబాద్, వరంగల్ జిల్లా
సహపంక్తి భోజనం : మధ్యాహ్నం 12 గంటలకు..

ఇట్లు: భార్య : పంతంగి సరోజిని
కుమారులు-కోడళ్ళు:
పంతంగి నరేష్ కుమార్ - లావణ్య
పంతంగి మహేశ కుమార్ - స్రవంతి
కూతురు - అల్లుడు:
సామల మంజుల - సూర్య ప్రకాష్
మరియు మనుమలు మనుమరాండ్లు

# ఇంటికి వచ్చింది లేదు..
# సర్వే చేసింది లేదు

**ఓటర్ల జాబితాలో కనిపించని పేర్లు**

**ఇష్టారాజ్యంగా పేర్ల తొలగింపు**

**పోలింగ్ కేంద్రాల మార్పుపై జనాల ఆగ్రహం**

**నోటీసులివ్వకుండానే పేర్లు ఎలా తొలగిస్తారంటూ మండిపాటు**

**బీఎల్ ఓలతో వాగ్వాదం**

**కావాలనే తొలగించారంటున్న ప్రతిపక్షాలు**



**వరంగల్ వాయిస్ ప్రతినిధి :** సాధారణంగా ఓట్లు తొలగింపు సమయంలో అప్రమత్తంగా ఉండాల్సిన బూత్ లెవెల్ ఆఫీసర్ (బీఎల్‌వో) లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఓటరు జాబితానుంచి పేరు తొలగించే సమయంలో సదరు వ్యక్తులకు తెలియకుండా, నోటీసులు ఇవ్వకుండా పేర్లను తొలగించరాదన్న నిబంధనలను వారు తుంగలో తొక్కుతున్నారు. బూత్ పరిధిలో ఓటర్లు ఎవరైనా చనిపోయినా, వలస వెళ్లినట్టు తెలిసినా సంబంధిత ఓటరు అప్పటివరకు ఉండే ఇంటికి నోటీస్ అతికించడంతోపాటు ఇరుగుపొరుగు వారి నుంచి స్టేట్‌మెంట్ తీసుకోవాల్సి ఉన్నప్పటికీ ఆ చర్యలేవీ చేపట్టడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇంటింటి సర్వే చేయాల్సిన సందర్భంగాలోనూ వారు తమ విధులను మరచి వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. ఎక్కడో చెట్టు నీడన కూర్చుండి తమకు తెలిసిన రాజకీయ నాయకుల సలహాలు, సూచనలతో ఓటరు జాబితా సవరణ చేస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. దీంతో పొలిటికల్ గా తమకు అనుకూలంగా ఉండే వారి పేర్లు మాత్రమే జాబితాలో కనిపిస్తున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. వ్యతిరేకంగా వ్యవహరించేవారి పేర్లను జాబితానుంచి తొలగిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

### బీఎల్‌వోల కనికట్టు..

బీఎల్‌వోల నిర్లక్ష్యంతో ఓటర్ల జాబితాలో లేని ఎన్నడూ కనిపించని వారి పేర్లు ఉండగా..నిజంగా అక్కడే నివాసముంటున్న వారి పేర్లు లేకుండా పోతున్నాయన్న ప్రచారం సాగుతోంది. ఎన్నికలు జరిగిన ప్రతి సారీ పలువురు పోలింగ్ కేంద్రాలవద్దకు వచ్చి ఓటర్ల జాబితాలో తమ పేర్లు లేవంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్న సంఘటనలు సర్వసాధారంగా మారుతున్నాయి. అయితే కొందరు రాజకీయ నాయకుల ఒత్తిడితోనే పలువురు పేర్తు మిస్సింగ్ అవుతున్నట్లు ప్రచారం సాగుతోంది.

### అవగాహన లోపం..

18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా తమ పేరును నమోదు చేసుకోవాలంటూ ప్రచారం చేస్తున్న ఎన్నికల అధికారులు ఓటర్ల జాబితాలో తమ పేర్లు ఉన్నాయో..లేవో కూడా తెలుసుకోవాలంటూ ప్రచారం కల్పించడంలో విఫలమవుతున్నారు. ఓటర్ల అవగాహన ర్యాలీలంటూ అధికారులు నిర్వహిస్తున్న కార్యక్రమాలు కింది స్థాయి వరకు చేరడం లేదు. దీంతోపాటు గతంలో ఇంటింటికి వచ్చి సర్వే చేసేవారు ఇప్పుడు లేకపోవడంతో ఓటరుగా గుర్తింపుకోసం పలువురు నిరాశక్తత వ్యక్తం చేస్తున్నారు. దీంతో ప్రతి సారీ ఎన్నికల సమయంలో కొత్తగా ఓటర్లుగా నమోదవుతున్న వారి సంఖ్య ఎక్కువగా ఉండగా అంతే స్థాయిలో మొత్తం ఓటర్ల సంఖ్య పెరుగాల్సి ఉన్నప్పటికీ అది జరుగడం లేదు.

### ప్రతిపక్షాల ఆరోపణలు..

అధికార పార్టీకి చెందిన నాయకులు కావాలనే కొందరి పేర్లు తొలగించారంటున్న ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. అంతే కాకుండా ఇష్టానుసారంగా పోలింగ్ బూత్ లను కూడా మార్చి ఓటర్లను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండి పడుతున్నారు. తమకు నచ్చిన వారి పేర్లను ఒక పోలింగ్ కేంద్రంలో కొనసాగిస్తూ మిగిలిన వారి పేర్లను కొంత దూరంలో ఉండే కేంద్రంలోకి మార్చుతున్నట్లు వెల్లడిస్తున్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఇంటింటి సర్వే నిర్వహించి నిజమైన ఓటర్లందరికీ ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

### వీడియో కాన్ఫరెన్స్..

ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎలక్షన్ సీఈఓ వికాస్ రాజ్ శనివారం హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. కొత్త ఓటర్ల పేరు నమోదుతోపాటు ఇతర చేర్పులు, మార్పులను వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్యతోపాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.








### పేర్లు గయాబ్..
### టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్

ఓటర్ల జాబితాలో పలువురి పేర్లు కనిపించడం లేదని టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ ఆరోపించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధిలోని ఓల్డ్ గ్రేను మార్కెట్ 137, 138 పోలింగ్ బూతులో ఓటర్ ల జాబితాను శని, ఆది వారాలు ప్రజల పరిశీలనార్థం అందుబాటులు ఉంచారు. ఈ మేరకు ఓటర్ల జాబితాను పరిశీలించిన మీసాల ప్రకాష్ మాట్లాడుతూ ఓల్డ్ గ్రేన్ మార్కెట్ పోలింగ్ బూతు పరిధిలో పలువురి పేర్లు కనిపించడం లేదని, మరి కొన్ని పేర్లు వేరే పోలింగ్ బూత్ లోకి మార్చారని ఆరోపించారు. జిల్లా అధికారులు ఓటర్ల జాబితాను మరోసారి పరిశీలించి ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు. 137, 138 పోలింగ్ స్టేషన్లలో కనీస సౌకర్యాలు లేక బీఎల్ వోలు, వచ్చిన అధికారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులు స్పందించి ఈ పోలింగ్ కేంద్రాన్ని వేరే ప్రాంతానికి మార్చాలని కోరారు. అక్టోబర్ ఫస్ట్ వరకు 18 ఏళ్లు నిండిన వారు ఓటరుగా తమ పేరును నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సందెల లాజర్ జంగం ప్రభాకర్ యూత్ కాంగ్రెస్ వరంగల్ తూర్పు ఉపాధ్యక్షులు ఎర్రం కమల్, డివిజన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పోలేపాక విశాల్ బాబు, కోగిలా యాకూబ్, పోలేపాక అరుణ్, బొల్లా వినయ్, చంద్రమౌళి, మహిళా కాంగ్రెస్ నాయకులు గూడ శారద, దేవసాని కీర్తి, 137, 138 బిఎల్వోలు కల్లేపల్లి ఇందిర, వై.అరుణ తదితరులు పాల్గొన్నారు.

## నాటిన ప్రతి మొక్కను రక్షించండి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నాటిన ప్రతి మొక్కను రక్షించాల్సిన బాధ్యత మన పైనే ఉందని వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. తొమ్మిదో విడత హరిత హారంలో భాగంగా జిల్లా టార్గెట్ మూడు లక్షల మొక్కలన్నారు. వాటిని జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతి, ప్రతి వార్డు, ప్రతి ఇంటిలో నాటేలా కార్యక్రమం చేపడుతున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. తెలంగాణకు హరితహారంలో భాగంగా స్వతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా వరంగల్ జిల్లా తూర్పు నియోజక వర్గ పరిధి ఉర్సులో జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ మున్సిపల్ కమిషనర్ రీజ్వాన్ బాషా ఈ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నాటిన మొక్కల్లో ఏవైనా చనిపోతే వాటిని రీప్లేస్ చేసి మొక్కలు నాటాలన్నారు. ఎక్కడైతే ఖాళీ స్థలాలు ఉంటాయో గుర్తించి మొక్కలను నాటాలని అన్నారు. నాటిన ప్రతి మొక్కని రక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని మన ముఖ్యమంత్రి ప్రారంభించడం సంతోషమన్నారు. గత మునిసిపల్ కమిషనర్, ఇప్పటి మనజిల్లా కలెక్టర్ కృషితో కేటీఆర్ బర్త్ డే సందర్భంగా ఆరు ఎకరాల స్థలాన్ని పండ్ల మొక్కలు, పూల మొక్కలను నాటెందుకు మెంటనెన్స్ కింద తీసుకుని హారిత హారం కార్యక్రమం ఏర్పాటు చేశారని, ఇప్పుడు పండ్ల, పూల మొక్కలతో నిండి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్ బాషా, జిల్లా ఫారెస్ట్ అధికారి లావణ్య, కార్పొరేటర్ మరిపెల్లి రవి, మెప్మా మహిళా సంఘాలు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటారు.

## కళగానే డబుల్ బెడ్ రూమ్

**అసమర్థ రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటం**

**సీపీఐ దోర్నకల్ నియోజకవర్గ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి**



**వరంగల్ వాయిస్, కురవి :** గులాబీ ప్రభుత్వం అధికారంలోకొచ్చి పది సంవత్సరాలు కావస్తున్నా పేదవారికి ఇళ్ల స్థలాలు ఇవ్వలేని చేతగాని ప్రభుత్వంపై పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ దోర్నకల్ నియోజకవర్గ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. కురవి మండల కేంద్రంలో జరిగిన గుడిసె వాసుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం పేదవాడికి కనీసం వంద గజాల స్థలం ఇవ్వలేని స్థితిలో ఉందని దుయ్యబట్టారు. డబుల్ బెడ్ రూమ్ ఇస్తానని గొప్పలు చెప్పుకొని అధికారములోకొచ్చి నేడు వాటిని ఇవ్వలేక చతికిలబడిందన్నారు. గృహలక్ష్మి పథకాన్ని ఎన్నికల ముందు హడావుడిగా తీసుకొచ్చి కేవలం బీఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తలకు మాత్రమే మంజూరు చేయడానికి సిద్ధమవుతున్నారని ఇది పూర్తిగా పేదలను మోసం చేసే ఎన్నికల పన్నాగమని ఆరోపించారు. సంక్షేమ పథకాలను పారదర్శకంగా జిల్లా యంత్రాంగం ద్వారా ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. పేదలకు ఇళ్ల స్థలాలు దక్కేవరకు సీపీఐ పోరాటాలు కొనసాగిస్తుందని ప్రకటించారు. ఈనెల 28న కురివి మండల కేంద్రంలో పెద్ద ఎత్తున జరగే గుడిసె వాసుల సమావేశానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి బి.విజయసారథి హాజరవుతారని అన్నారు. ఈసమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాస్ గౌడ్, మండల సహాయ కార్యదర్శి బుర్ర సమ్మయ్య, గ్రామ కార్యదర్శి తురక రమేష్, అప్పాల వెంకన్న, కలగూర నాగరాజు, బూర్గుల కృష్ణ, బొల్లం ఉప్పలయ్య, గుట్టయ్య బాబు, ఏసుమని తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో కులవృత్తులకు పెద్దపీట

### చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కుల వృత్తులకు తెలంగాణ సర్కార్ పెద్దపీట వేసి ఆదుకుంటుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. శనివారం హనుమకొండ లోని వడ్డేపల్లి చెరువులో సమీకృత మత్స్య శాఖ అభివృద్ధి పథకంలో భాగంగా 3లక్షల 60వేల చేపపిల్లలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ మాట్లాడుతూ ఏరాష్ట్రంలో అమలు చేయని సంక్షేమ పథకాలు ఒక్క తెలంగాణలోనే అమలవు తున్నాయని అన్నారు. మత్స్యకారుల అభివృద్ధి కోసం మొబైల్ వాహనాలు, మోటర్ బైక్ లు అందిస్తున్నామని తెలిపారు. తద్వారా మత్స్యకారులు సమీప పట్టణప్రాంతాలలో అమ్ముకునే అవకాశం ఉందని అన్నారు. చెరువుల్లో చేపలు వదలడంతో సత్ఫలితాలు వచ్చి నీలి విప్లవం వైపు బాటలు పడుతున్నాయని అన్నారు. 2016వ సంవత్సరంలో సీఎం కేసీఆర్ మహోన్నత లక్ష్యంతో ప్రారంభించిన ఉచిత చేపల పంపిణీ కార్యక్రమం నేడు ఇతర రాష్ట్రాలు హర్షించే విధంగా ప్రయోజనాలు కలుగుతున్నాయని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 500 ఔట్ లెట్ల ఏర్పాటు ద్వారా తెలంగాణ బ్రాండ్ పేరుతో చేపల విక్రయాలు, చేపల వంటకాలు అందు బాటులోకి వచ్చాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాకాధికారి విజయ భారతి, కార్పొరేటర్లు అభినవ్ భాస్కర్, ఎలుకాంటి రాములు, ముదిరాజ్ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కోటి వృక్షార్చనతో పచ్చదనం

### ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**వరంగల్ వాయిస్, పరకాల :** రాష్ట్రంలో గ్రామాలు, పట్టణాలు, నగరాలు పచ్చగా ఉండేందుకు, ఆహ్లాదకర వాతావరణం అంతటా విస్తరించేలా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కోటి వృక్షార్చన కార్యక్రమం చేపట్టిందని పరకాల శాసన సభ్యుడు చల్లా ధర్మారెడ్డి అన్నారు. సంగెం మండలం కుంటపల్లి గ్రామంలో కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా పకృతి వనంలో మొక్కలు నాటారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అడవుల శాతాన్ని పెంచడానికి, గ్రామాలు, పట్టణాలు, నగరాలు పచ్చగా ఉండేందుకు, ఆహ్లాదకర వాతావరణం అంతటా విస్తరించేందుకు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఈ పథకం ఎంతో దోహదం చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సీఎం కేసీఆర్ ప్రత్యేకంగా దృష్టి సారించారని. అందులో భాగంగా వృక్ష సంపదను పెంచేందుకు వర్షాకాలంలో కోట్లాది మొక్కలు నాటే కార్యక్రమాన్ని సామూహికంగా ఒక మహాయజ్ఞంలా బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ పథకంలో భాగంగా రైతులు వారి పొలాల వద్ద మొక్కల పెంపకాన్ని చేపట్టాలని పిలుపునిచ్చారు. గడచిన తొమ్మిదేండ్లలో హరితహారం ఫలితాలు అబ్బుర పరిచేలా ఉన్నాయన్నారు. పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా సీఎం కేసీఆర్ సరికొత్త ఆలోచనతో ప్రారంభించిన హరితహారం ఎటు చూసినా పచ్చదనానికి, ఆహ్లాదకర వాతావరణానికి జీవం పోస్తున్నదన్నారు. జీవ వైవిధ్యానికి బలమైన పునాదులు వేసిన ప్రభుత్వం ప్రపంచ రికార్డు వైపు దూసుకుపోతున్నదని, ఈ మహోత్తరమైన కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యమై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కోటి వృక్షార్జన భావితరాలకు స్ఫూర్తినివ్వాలి

### కలెక్టర్ శశాంక, ఎమ్మెల్యే శంకర్ నాయక్



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** స్వతంత్ర భారత స్వర్ణోత్సవ కోటి వృక్షార్జన కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఇచ్చిన పిలుపు మేరకు శనివారం గూడూరు మండలం అప్ప రాజుపల్లి పరిధి అటవీ క్షేత్రంలోని జగన్నాయకుల గూడెం వద్ద మహబూబాబాద్ శాసనసభ్యుడు శంకర్ నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ శశాంక, డీఎఫ్ఓ రవి కిరణ్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మానుకోటను మ్రానుకోటగా చూడాలని ఉందని జిల్లా కలెక్టర్ శశాంక అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగా పర్యావరణ పరిరక్షణకు పాటుపడతామని కోటి మొక్కలు నాటుతామని పిలుపు ఇచ్చిన మేరకు నేడు రాష్ట్రమంతటా కోటి మొక్కలు నాటే కార్యక్రమం దిగ్విజయంగా చేపట్టడం జరిగిందన్నారు. మహబూబాబాద్ జిల్లాలో 18మండలాలలోని నాలుగు మున్సిపాలిటీలలో 36శాతం అనగా మూడు లక్షల 20వేల ఎకరాలు అడవి ఉండాలని జిల్లా ఏర్పడే నాటికి లక్షకు పైగా భూములు ఆక్రమణకు గురికాబడి 30 శాతం అటవీని కోల్పోవడం జరిగిందన్నారు. రాష్ట్రం ఏర్పడినప్పుడు కేవలం 24శాతమే అడవి ఉండటంతో 8 విడతలుగా హరితహారం చేపట్టి సుమారు 40లక్షల మొక్కలు నాటుకోవటం జరిగిందన్నారు. మొక్కలను నాటడమే కాదని సంరక్షించుకోవడంలోనే మనపై బాధ్యత ఉందన్నారు. వర్షాలు కురవాలన్నా, పంటలు పండాలన్న అడవి ఉండి తీరాలన్నారు జిల్లాలోని కేవలం 3 మండలాలైన కొత్తగూడ, గంగారం, బయ్యారంలలోనే మాత్రమే అడవులు ఉండటంచే అధిక వర్షాలు పడుతున్నాయని తెలియజేశారు. ఆస్తి అంటే సముపార్జించింది కాదని ప్రకృతి ప్రసాదించేదే నిజమైన ఆస్తి అన్నారు. 11 హెక్టార్లలో 12 వేల మొక్కలు అటవీ శాఖ నాటగా రెండు మీటర్ల ఎత్తు ఎదిగి ఉన్నాయన్నారు. మహబూబాబాద్ శాసనసభ్యులు బానోతు శంకర్ నాయక్ మాట్లాడుతూ చెట్లు నాటే కార్యక్రమాన్ని సంప్రదాయంగా చేపట్టాలని పిల్లలకు చిన్నతనం నుంచే అలవాటు చేయాలని, నిరంతరం మొక్కలు నాటుతూ అడవుల పరిరక్షణకు కృషిచేయాలన్నారు. జిల్లా అటవీ శాఖ అధికారి రవికిరణ్ మాట్లాడుతూ హరితహారం కార్యక్రమాన్ని ఎనిమిది విడతలుగా చేపట్టడం జరిగిందని 9వ విడత కూడా ప్రారంభించడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 253 కోట్ల మొక్కలను నాటామని, 14,864 నర్సరీలలో మొక్కలు ఉన్నాయని, 19 పల్లె ప్రకృతి వనాలు, 2వేల బృహత్ పల్లె ప్రకృతి వనాలు ఉన్నాయని, 13 లక్షల ఎకరాలలో అడవిని పునరుద్ధరించామన్నారు. ఒక లక్ష అవెన్యూ ప్లాంటేషన్ చేపట్టగా 12 వేల మొక్కలు మల్టీ లేయర్ గా చేపట్టామన్నారు. తద్వారా 6.8శాతం అడవుల శాతం పెరిగిందన్నారు. తొమ్మిది సంవత్సరాలలో 49 లక్షల మొక్కలకు గాను 45 నుంచి 46 లక్షల మొక్కలు ఉన్నాయన్నారు. 9వ విడతలో 4.50 లక్షల మొక్కలు నాటుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుజాత, వైస్ ఎంపీపీ ముక్కా లక్ష్మణరావు, గ్రామ సర్పంచ్ రామ్మూర్తి, కోఆప్షన్ సభ్యులు కాసిం, తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థిని విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పథకాలపై ఇంటింటి సర్వే



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండల కేంద్రంలో భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి ఆదేశాల మేరకు శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతుబంధు, అన్ని రకాల పెన్షన్లు, మిషన్ భగీరథ నీరు, సీఎంఆర్ఎఫ్ సహాయ నిధి చెక్కులు, తదితర సంక్షేమ పథకాలు గ్రామంలో ఉండే ప్రతి కుటుంబానికి అందుతుందా లేదా అని ఇంటింటి సర్వే కార్యక్రమం నిర్వహించారు. పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నందం, పీఏసీఎస్ చైర్మన్ కుసుమ శరత్, స్థానిక ఉప సర్పంచ్ దైనంపెల్లి సుమన్, మాజీ సర్పంచ్ వల్పదాస్ చంద్రమౌళి, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, మారపల్లి మోహన్, కరుణ్ బాబు, పాపయ్య, పోడిశెట్టి గణేష్, చిరంజీవి, వార్డు నెంబర్లు బెరుగు సాగర్, కోల కిషన్, గ్రామ శాఖ అధ్యక్షులు రాజేందర్, గడ్డం బాబు, కోల మచ్చయ్య, పాల్గొన్నారు.

## మథర్ థెరిస్సాకు ఘన నివాళులు



**వరంగల్ వాయిస్, పరకాల :** స్థానిక అమరథామంలో మథర్ థెరిస్సా జయంతి వేడుకలు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారం బీఆర్ఎస్ పరకాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మథర్ థెరిస్సా చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పరకాల పట్టణ అధ్యక్షుడు డాక్టర్.మడికొండ శ్రీను, మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి, కౌన్సిల్లర్లు మడికొండ సంపత్ కుమార్, దామెర మొగిలి, నల్లెల్ల జ్యోతి అనిల్, పసుల లావణ్య రమేష్, శనిగరపు రజిని నవీన్, మార్క ఉమాదేవి రఘుపతి, చందుపట్ల సుజాత తిరుపతి రెడ్డి, ఏకు రాజు, పీఏసీఎస్ చైర్మన్, డైరెక్టర్ నల్లెల్ల లింగమూర్తి, శ్రీనివాస్, కో అప్షన్ మెంబర్ షబ్బీర్, సుధమల్ల రజినీకాంత్, బొచ్చు జెమిని, ఏకు సుభాష్, గడ్డం రమేష్, బొచ్చు కొమురయ్య, రత్న శైలెందేర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రకృతి వనాలతో పల్లెలు కళకళ

### వరంగల్ జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి



**వరంగల్ వాయిస్, శాయంపేట :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న హరితహారం కార్యక్రమంతో పచ్చటి వాతావరణంతో పల్లెలు కళకళలాడుతున్నాయని వరంగల్ జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. భారత వజ్రోత్సవాల ముగింపు సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపు మేరకు కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా శాయంపేట, పెద్దకోడేపాక గ్రామాలలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వరంగల్ జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా గండ్ర జ్యోతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి దేశానికి దిక్సూచిగా మారాయని అన్నారు. తెలంగాణను పచ్చని హరిత వనంలా మార్చుతున్నారని పేర్కొన్నారు. ఒకప్పుడు చెట్లు లేకుండా ఎడారిగా ఉన్న తెలంగాణ ఇప్పుడు పచ్చటి వాతావరణంలో పల్లెలు ప్రకృతి వనాలతో కళ కళ లాడుతున్నాయని, తద్వారా వర్షాలు అధికంగా కురుస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరు గ్రామంలో చెట్లను పెంచాలని సూచించారు. ఇతర రాష్ట్రల లారీ డ్రైవర్లు పచ్చని చెట్లు కనపడగానే తెలంగాణ రాష్ట్రంలోకి వచ్చినట్లు వారు అనుకుంటారని గుర్తు చేశారు. అనంతరం శాయంపేట మండలంలోని పలు గ్రామాలలో కళ్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఉమ్మడి వరంగల్ జిల్లా ఏబీఎస్ఎఫ్ అధ్యక్షుడు మంద నరేష్ తల్లి మంద ప్రమీల ప్రమాదవశత్తు అగ్ని ప్రమాదంలో మరణించగా వారిని పరామర్శించి ఆర్థిక సహాయం చేసి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతి రెడ్డి , ఎంపీడీవో కృష్ణమూర్తి, ఎంపీఓ రంజిత్ కుమార్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి, సర్పంచులు కందగట్ల రవి, అబ్బో ప్రకాష్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ మారేపల్లి నందం, ఎంపీటీసీలు వావిలాల వేణు, మాచర్ల మంగమ్మ రవి, ఉప సర్పంచ్ సుమన్, పీఏసీఎస్ చైర్మన్ కుసుమ శరత్, గాజే రాజేందర్, హర్షం రంజిత్, కోగిల కిరణ్, అర్జున్, రవీందర్ ప్రతినిధులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యం

## బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ



**వరంగల్ వాయిస్, కాజీపేట :** నగరంలో డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం, నిర్మించినవి ప్రజలకు ఇవ్వాలనే సోయి శంకుస్థాపన చేసిన మంత్రి కేటీఆర్ కు గానీ, స్థానిక ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ కు గానీ లేదని బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ విమర్శించారు. వారికి కమిషన్లు తప్ప కన్స్ట్రక్షన్ ల గురించి పట్టింపు లేదని మండిపడ్డారు. పెద్ద ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వం గ్రేటర్ వరంగల్ మహా నగరానికి దాదాపు 7వేల ఇండ్లు మంజూరు చేస్తే ఇక్కడి పాలకుల అలసత్వం వలన అవి అందని ద్రాక్షపండులాగా మారాయని ధ్వజమెత్తారు. ఎన్నికలు వస్తే కానీ ఈ నాయకులకు ఇండ్ల గురించి గుర్తుకు రాదని అన్నారు. బీజేపీ ప్రభుత్వం వస్తే కానీ పేద ప్రజలకు ఇండ్లు వచ్చేలా లేదన్నారు. దీనికి పూర్తిగా మంత్రి కేటీర్, స్థానిక ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ మాత్రమే కారణమని రావు పద్మ ఆరోపించారు. శనివారం బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ ఆధ్వర్యంలో కాజీపేట్ బాపూజీ నగర్ సర్కిల్ వద్ద డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం కొరకు ఏప్రిల్ 2021 లో మంత్రి కేటీఆర్, స్థానిక ప్రజాప్రతినిధులు చేసిన శంకుస్థాపన శిలాఫలకం వద్ద పూలు వేసి వినూత్నంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రావు పద్మ మాట్లాడుతూ నియోజకవర్గానికి 4వేల ఇండ్లు ఇస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు. ఇక్కడి నుంచి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన దాస్యం వినయ్ భాస్కర్ ప్రజలకు కనీసం నాలుగు ఇండ్లు ఇవ్వలేదని, వారికీ కమీషన్ల పై తప్ప ఇండ్ల నిర్మాణంపై సోయి లేదని, ఎపుడు మాట్లాడిన త్వరలోనే డబల్ బెడ్ రూం ఇండ్ల పంపిణీ అని అంటున్న మంత్రి కేటీఆర్, స్థానిక ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ కు నిర్మించినవి కూలే పరిస్థితిలోకి వచ్చిన అవి పంపిణీ చేసేందుకు మనసు రావడం లేదని మండిపడ్డారు. పేద ప్రజలకు, ఇండ్లు లేని వారికీ ఇండ్లు ఇచ్చే వరకు దశల వారీగా మా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని రావు పద్మ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు చిర్ర నర్సింగ్ గౌడ్, కందగట్ల సత్యనారాయణ, చాంద్ పాషా, గుంటి కుమార్ స్వామి, కాయిత రాజ్ కుమార్, మామిడాల నరేందర్, గంధసిరి శ్రీకాంత్, భగవాన్ ఉపాధ్యాయ, ఆకుల శ్రీకాంత్, శ్రావణ్ యాదవ్, జీవన్ ప్రకాష్, కుమార్ యాదవ్, రామగిరి శ్రీనివాస్, స్వామి, నర్మెట్ట శ్రీనివాస్,శ్రీను, పవన్, శ్యామ్, రవితేజ, గౌతమ్,వెంకట్ రమణ, వినీత్,జరీన, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## అనాథలకు ఆహార పంపిణీ




**వరంగల్ వాయిస్, వరంగల్ :** రామన్నపేటలోని డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం మథర్ థెరిస్సా జయంతిని పురస్కరించుకొని వివిధ దేవాలయాలు ముందు భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్న అనాథలకు, అభాగ్యులకు ఆహారం పంపిణీ చేశారు. (రామలింగేశ్వర స్వామి దేవాలయం, దుర్గేశ్వర స్వామి దేవాలయం, గీతా భవన్) ఈ సందర్భంగా మేనేజింగ్ ట్రస్ట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ భారతదేశంలోనే భిక్షాటను నిర్మూలించడానికి భాగంగా ఇటువంటి వృద్ధులకు పురుషులు, స్త్రీలు వేర్వేరుగా డేకేర్ సెంటర్లను ఏర్పాటు చేస్తూ వారికి పౌష్టిక ఆహారం అందిస్తూ అంతిమ జీవనయానంలో సంతోషంగా ఉండేటట్టుగా ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ ఏ రాజేంద్రప్రసాద్ తో పాటు ఆర్గనైజర్ శ్రవణ్, సభ్యులు గుల్లపల్లి రమేష్, శ్రీను, రమేష్, సలీం తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ జెండా ఎగురవేయాలి



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** మండలంలో మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హుబ్లీ ధార్వాడ్ వెస్ట్ నియోజకవర్గ ఎమ్మెల్యే అరవింద్ బెల్లాడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త పట్టుదలతో పనిచేసి రాబోయే ఎన్నికల్లో పరకాల నియోజకర్గంలో బీజేపీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. పరకాల నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చని కారణంగా ఆ పార్టీ వైఫల్యాలను ప్రజల ముందు వివరించి ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుజ్జ సత్యనారాయణ రావు, జిల్లా ఉపాధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండి జితేందర్ రెడ్డి, ఆర్పీ జయంత్ లాల్, నియోజకవర్గ కన్వీనర్ ముల్క ప్రసాద్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి, కిసాన్ మోర్చా నియోజకవర్గ కో కన్వీనర్ వంగాల బుచ్చిరెడ్డి, మాజీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు గుల్లపల్లి వెంకన్న, ఓబీసీ మండల అధ్యక్షుడు వెల్దే సదానందం, బీజేవైఎం మండల అధ్యక్షుడు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు గట్టు వేణు, మండల కార్యదర్శిలు రవ్వ శివప్రసాద్, జిట్టా మధు, బయ్యా పైడి, సోషల్ మీడియా కన్వీనర్ బలబద్ర దినేష్, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి బండి శ్రవణ్, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ముద్దర గోపాల్, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుండెబోయిన స్రుతన్, బూత్ అధ్యక్షుడు కోరుకొప్పుల ప్రశాంత్, మాచర్ల స్వామి, పీసాల సాంబయ్య, నాగపురి నాగరాజు, భయ్యా మాలగం, మంగ మల్లికార్జున్, మాదిరెడ్డి సురేందర్, కొమ్ముల భద్రయ్య, పోగుల యాదగిరి, పాయిరాల రాజేందర్, కొన్నే రాజేందర్, బూర గోపాల్, కాడబోయిన సునీల్, కందకట్ల దిలీప్, కోరుకొప్పుల సురేష్, కోరుకొప్పుల శ్రీకాంత్, జిల్లెల్ల రజినీకాంత్ పాల్గొన్నారు.

## పోలింగ్ సెంటర్ల సందర్శన



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ తూర్పు నియోజకవర్గంలో గల 50, 51పోలింగ్ కేంద్రాలను వరంగల్ తాసిల్దార్ ఎండీ ఇక్బాల్ శనివారం సందర్శించి అక్కడ ఉన్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ మండల రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## చల్లాను తరిమికొట్టడం ఖాయం



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలోని లక్ష్మీ సాయి కన్వెన్షన్ హాల్ లో బీజేపీ పరకాల పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హుబ్లీ ధార్వాడ్ హుబ్లీ వెస్ట్ నియోజకవర్గం ఎమ్మెల్యే అరవింద్ బెల్లద, పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో ధార్వాడ్ హుబ్లీ ఎమ్మెల్యే అరవింద్ బెళ్ళద మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం తెలంగాణ బంగారు తెలంగాణ అనే పేర్లు విన్నానని, తెలంగాణకు వచ్చి తెలంగాణ ప్రజలను అడిగితే తెలంగాణ బంగారం కాలేదని, కల్వకుంట్ల కుటుంబం బంగారం అయిందని చెప్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ఇచ్చిన ఒక హామీని కూడా నెరవేర్చలేదని, ప్రజలందరూ తెలంగాణ పార్టీని వ్యతిరేకిస్తున్నారని అన్నారు. భారతదేశాన్ని పరిపాలించే బీజేపీ నరేంద్ర మోడీ నాయకత్వాన్ని ప్రజల కోరుకుంటున్నారని అన్నారు. గ్రామాల్లో , పట్టణాల్లో ప్రతి ఒక్కరూ బీజేపీ ప్రభుత్వం రాష్ట్రంలో, పరకాల నియోజకవర్గంలో వస్తుందన్నారు. తదనంతరం పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి మాట్లాడుతూ పరకాల మున్సిపల్, గ్రామీణ, పరకాల నియోజకవర్గంలో చల్లా ధర్మారెడ్డిని తరిమికొట్టడం ఖాయమని హెచ్చరించారు. ధర్మారెడ్డి కాంట్రాక్ట్ పనులే తప్ప ప్రజలకు చేసింది ఏం లేదని ప్రజలందరూ బీజేపీ వైపు మొగ్గుచూపుతున్నారని, పరకాల రాజధాని అడ్డాలో బీజేపీ సత్తా చూపెడతానని పరకాల ఎమ్మెల్యేను హెచ్చరించారు. పరకాల నియోజకవర్గం ,తెలంగాణ రాష్ట్రం, దేశంలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గుజ్జుల సత్యనారాయణ రావు, డాక్టర్ మురలీధర్ గౌడ్, జయంత్ లాల్, మేఘనధ్ ,కొండి జితేందర్ రెడ్డి, కచం గురుప్రసాద్, కౌన్సిలర్ భద్రయ్య, పుర్ణచారి, గాజుల నిరంజన్, పుట్ట రవీందర్, మార్త రాజభద్రయ్య, దుబాసి వెంకటస్వామి, సిరంగి సతీష్ కుమార్, కుక్కల విజయ్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ డివిజన్‌గా కాటారం

**వరంగల్ వాయిస్, కాటారం :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కాటారం కేంద్రంగా కొత్త రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు ప్రభుత్వం శుక్రవారం ప్రాథమిక ప్రకటన (నోటిఫికేషన్) జారీ చేసింది. భూపాలపల్లి రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉన్న మహదేవ్‌పూర్, మహాముత్తారం, మల్హార్‌రావు, పలిమెల, కాటారం మండలాలను వేరుచేసి కాటారం కేంద్రంగా కొత్త డివిజన్ ఏర్పాటు చేయనుంది. ఏమైనా అభ్యంతరాలు, విజ్ఞప్తులు ఉంటే 15రోజుల్లో జిల్లా కలెక్టరుకు అందజేయాలని రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్‌మిత్తల్ పేర్కొన్నారు.

## క్షేత్ర పర్యటనతో విషయ అవగాహన



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అచ్చ సుదర్శన్ ఆధ్వర్యంలో నాలుగో శనివారం నో బ్యాగ్ డే సందర్భంగా పరకాలలోని అమరధామం, పోలీస్ స్టేషన్, పోస్ట్ ఆఫీస్, సబ్ జైల్, న్యాయస్థానం, గ్రామపంచాయతీ కార్యాలయం చర్లపల్లి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను విద్యార్థులతో సందర్శించారు. ఈ సందర్భంగా అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ క్షేత్ర పర్యటన ద్వారా విద్యార్థుల్లో విషయ అవగాహన సులభవుతుందని, ప్రత్యక్ష అనుభవంతో పొందిన విషయ పరిజ్ఞానం శాశ్వతంగా గుర్తుంటుందనే ఉద్దేశంతో నో బ్యాగ్ డే సందర్భంగా పరకాల పట్టణంలోని తెలంగాణ అమరయోధుల త్యాగాలకు సంబంధించిన అమరధామం గురించి, పోలీస్ స్టేషన్ లో పోలీసుల విధుల గురించి, పోస్ట్ ఆఫీస్ చేసేటటువంటి పనుల గురించి, జైల్లో ఖైదీల జీవన విధానంపై, న్యాయస్థానం గురించి విద్యార్థులకు ప్రత్యక్షంగా అనుభూతిని కలిగించడమే కాకుండా ఆయా ఆఫీసులలోనీ అధికారులను పిల్లలు అడిగిన సందేహాలకు అధికారులు సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సహకరించిన అధికారులకు, చర్లపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థిని, విద్యార్థుల పక్షాన పాఠశాల ఉపాధ్యాయ బృందం పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ క్షేత్ర పర్యటనలో ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్, ఉపాధ్యాయులు పోలంపల్లి విజేందర్, నిగ్గుల శ్రీదేవి, పరిషవెని జ్యోతి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాలువలతో సామాన్యుల కష్టాలు



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** స్థానిక తొర్రూర్ డివిజన్ కేంద్రంలో శనివారం జనసేన పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి వెల్తూరి నగేష్ ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని తొర్రూరు పట్టణంలో ఖమ్మం టు వరంగల్ నేషనల్ హైవేకు ఇరువైపులా డ్రైనేజ్ వ్యవస్థ లేకుండా లోతైన గోతులతో ఉండడం వల్ల ప్రజలు ప్రమాదానికి గురవుతున్నారని, ఈ సమస్యను మంత్రి ఎర్రబెల్లి తొందరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ తరఫున డిమాండ్ చేశారు. అంతకుముందు తొర్రూరు పట్టణంలో చాలా ప్రమాదాలు కూడా జరిగాయి. రోడ్డుకిరువైపులా ఈ ప్రమాదకరమైన గోతులను నివారించాలని, పట్టణానికి డ్రైనేజీ సిస్టం తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కొండ్లే ఉమేష్, జనసేన సైనికులు పాల్గొన్నారు.

# అమిత్ షా సభను విజయవంతం చేయండి

## ఖమ్మం రైతు సభకు వేలాదిగా తరలిరండి

## బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాకేష్ రెడ్డి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** రేపు ఖమ్మం వేదికగా బీజేపీ తలపెట్టిన రైతు గోస -బీజేపీ భరోసా పేరుతో జరుపుతున్న ఖమ్మం రైతు సభకు కేంద్ర హెూం మంత్రి అమిత్ షా రానున్న నేపథ్యంలో విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్ రెడ్డి హనుమకొండ లోని తన క్యాంప్ కార్యాలయం నుంచి శనివారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా మోడీ ప్రభుత్వం తెలంగాణ రైతుల కోసం చేసిన అభివృద్ధి కార్యక్రమాలు గుర్తు చేశారు. మూతపడిన రామగుండం ఎరువుల కర్మాగారాన్ని రూ.63000కోట్లతో పునరుద్ధదరణ, రూ.774 కోట్లతో మెరుగైన నీటి యాజమాన్య పద్ధతులు, నీటి పారుదల రంగానికి రూ.1248 కోట్లు కేటాయింపు, హైదరాబాద్ కేంద్రంగా తృణధాన్యాల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, ఉద్యాన విశ్వవిద్యాలయం పరిశోధన, అభివృద్ధికోసం రూ.200కోట్లు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిందన్నారు. సీఎం కేసీఆర్ రైతు చనిపోతే రూ.5 లక్షలు ఇస్తున్నామని ప్రచారం చేసుకుంటున్నారని కానీ, ఆ రైతు చనిపోకుండా ఉండటానికి కావాల్సిన గిట్టుబాటు ధర ఇవ్వడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఫసల్ బీమా యోజన పథకం పకడ్బందీగా నిర్వహిస్తున్నప్పటికీ కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రంలో ఆ పథకం అమలు చేయకపోవడం వల్లనే రైతులు తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు. కాబట్టి తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపడానికి ఖమ్మం వేదికగా జరగనున్న అమిత్ షా సభకు పెద్దఎత్తున ప్రజలు తరలి రావాలని పిలుపునిచ్చారు.

## బీజేపీతోనే రామరాజ్యం సాధ్యం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఉత్తరప్రదేశ్ రాష్ట్రం బెరేలి కంటోన్మెంట్ బీజేపీ ఎమ్మెల్యే సంజీవ్ అగర్వాల్ వరంగల్ తూర్పు నియోజకవర్గం 36వ డివిజన్ లోని శ్రీ భక్త హనుమాన్ దేవస్థానానికి విచ్చేసి, శనివారం సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వరంగల్ జిల్లా బీజేపీ నాయకుడు, ఐటీ, సోషల్ మీడియా కన్వీనర్ ఆడెపు వెంకటేష్, గుడి కమిటీ సభ్యులు, భక్తులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో రామరాజ్యం సంపూర్ణంగా అమలు కావాలంటే కేవలం బీజేపీతోనే అది సాధ్యమవుతుందని అన్నారు. కాబట్టి ప్రతి వ్యక్తి బీజేపీకి మద్దతుగా ఉండి డబుల్ ఇంజిన్ సర్కార్ సెంట్రల్ లోనే కాదు, రాష్ట్రంలో ఉన్నప్పుడే సుపరిపాలన సాధ్యం అవుతుందని సంజీవ్ అగర్వాల్ పేర్కొన్నారు.

**బూత్ స్థాయి సమావేశంలో..**

ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా వరంగల్ తూర్పు నియోజకవర్గానికి విచ్చేసిన ఉత్తర ప్రదేశ్ బరేలి కంటోన్మెంట్ శాసనసభ సభ్యుడు సంజీవ్ అగర్వాల్ ఖిలా వరంగల్ లో అసెంబ్లీ కన్వీనర్ పొట్టి శ్రీనివాస్ గుప్తా అధ్యక్షతన , గడల కుమార్ ఇంచార్జి గా నిర్వహించిన 35, 36, 37, 38 డివిజన్ల శక్తి కేంద్ర, బూత్ స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వారితో పాటు వరంగల్ తూర్పు నియోజకవర్గ బీజేపీ నాయకులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## నడికూడలో కోటి వృక్షార్చన



**వరంగల్ వాయిస్, నడికూడ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా నడికూడ మండల కేంద్రంలో నడికూడ మండల ఎంపీపీ మచ్చ అనసూర్య రవీందర్, సర్పంచ్ ఊర రవీందర్ రావు, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి(చందు), అధికారులు మొక్కలు నాటి జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అడవుల శాతాన్ని పెంచడానికి, గ్రామాలు, పట్టణాలు, నగరాలు పచ్చగా ఉండేందుకు, ఆహ్లాదకర వాతావరణం అంతటా విస్తరించేందుకు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఈ పథకం ఎంతో దోహదం చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సీఎం కేసీఆర్ ప్రత్యేకంగా దృష్టి సారించారని. అందులో భాగంగా వృక్ష సంపదను పెంచేందుకు వర్షాకాలంలో కోట్లాది మొక్కలు నాటే కార్యక్రమాన్ని సామూహికంగా, ఒక మహాయజ్ఞంలా బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ పథకంలో భాగంగా రైతులు వారి పొలాల వద్ద మొక్కల పెంపకాన్ని చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు కార్యకర్తలు, అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పురుగుల స్థాయిని గమనించి తగు చర్యలు చేపట్టాలి



**వరంగల్ వాయిస్, రేగొండ :** పత్తి పంటలో పురుగుల ఉధృతిని గమనించి తగు చర్యలను చేపట్టాలని అసోసియేట్ పీయూ మేనేజర్ అక్కల రమేష్ అన్నారు. శనివారం గోరి కొత్తపల్లి గ్రామంలో ప్రజ్వల్ ఎఫ్ పీసీఎల్, మారి స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న అంతర్గత స్వీయ పరిశీలన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అక్కల రమేష్ పాల్గొని మాట్లాడుతూ రైతులందరూ గత 14సంవత్సరాల నుంచి బీసీఐ ప్రాజెక్టు నియమాలకు అనుగుణంగా పద్ధతులను ఆచరిస్తున్నారా, లేదా అనే విషయాలపై అంతర్గత స్వీయ పరిశీలన చేశారు. ఆచరించిన పద్ధతులపై అవగాహన స్థాయిని తెలుసుకోవడం కోసం ఈ సమావేశంలో విశ్లేషించడం జరిగిందన్నారు. అదేవిధంగా పత్తి పంటలో రైతులతో పంట పరిశీలన కార్యక్రమం నిర్వహించి రైతులు పరిశీలించిన సమస్యల విశ్లేషించి రసం పీల్చపురుగులు అధికంగా ఉందని ఎదుగుదల లేదని, రైతులు వివరించారు. దీనికి నివారణ చర్యలుగా తప్పకుండా బొట్టుపెట్ట పద్ధతిని అవలంభించినట్లయితే మిత్ర పురుగులను ఉధృతిని పెంపొందించుకోవచ్చని, రసం పీల్చు పురుగులను నివారించుకోవచ్చునని, ప్రస్తుతం పత్ర హరితం ద్వారా మొక్క ఆహారాన్ని తీసుకోవడం జరుగుతుందని, దీనికి గాను 19.19.19(ఎన్ పీకే) పిచికారి చేయాలని సూచించారు. అదేవిధంగా పురుగుల వృద్ధి స్థాయిని గమనించి పంటపై సంరక్షణ చర్యలను చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజ్వల్ క్షేత్ర సిబ్బంది బైకని ప్రశాంత్, మోటి మనోహర్, ఏదుల సుధారాణి, గ్రామ రైతులు శంకర్, శ్రీనివాస్, రాజయ్య, సుదర్శన్, రాజేశ్వరరావు, శివాజీ, రామయ్య, రాజేందర్, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని, కష్టనష్టాలకు భరిస్తూ నగర పరిశుభ్రతకు ఎనలేని కృషి చేస్తూ నగర పరిశుభ్రతకు పాటుపడుతున్నారని రికార్డ్ సర్వీసెస్ సొసైటీ సెంట్రల్ కోఆర్డినేటర్ కుసుమ కవిత అన్నారు. శనివారం 8వ డివిజన్ కుమార్ పల్లిలో జరిగిన కార్యక్రమంలో 30 మంది పారిశుద్ధ్య కార్మికులకు సుమారు రూ.500 విలువలు శానిటేషన్ కిట్లు డివిజన్ కార్పొరేటర్ బైరి లక్ష్మీ కుమారి సమక్షంలో అందజేసి మాట్లాడారు. కార్పొరేటర్ మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు ఇలాంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయమని అన్నారు. సంస్థ అధ్యక్షుడు కుసుమ సతీష్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల కోసం తమ స్వచ్ఛంద సంస్థ తరఫున మరిన్ని కార్యక్రమాలు చేయబోతున్నట్లు తెలిపారు. ప్రధాన కార్యదర్శి కుసుమ రమేష్, సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం శానిటేషన్ జవాన్ రామును ఘనంగా సన్మానించారు.

## మథర్ థెరిస్సా సేవలు మరువలేనివి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** న్యూ లయోలా హైస్కూల్ కుమార్ పల్లి, హనుమకొండ లో మథర్ థెరిస్సా జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ తాడిశెట్టి క్రాంతి కుమార్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. మథర్ థెరిస్సా చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళిలు అర్పించారు. కుష్ఠ వ్యాధిగ్రస్తులను, వివిధ ఆరోగ్య సమస్యలతో ఉన్న వారి పట్ల కరుణ చూపి వారి బాగోగులు చూస్తూ తన జీవితాంతం సేవా కార్యక్రమం చేసినటువంటి గొప్ప మహనీయురాలు మథర్ థెరిస్సా అని కొనియాడారు.

## 29న 'చలో మైదాన్'

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ హైదరాబాద్ ఆదేశాల మేరకు జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఈ నెల 29న 'చలో మైదాన్" ప్రోగ్రాంను హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహిస్తున్నామని జిల్లా యువజన, క్రీడల అధికారి గగులోతు అశోక్ కుమార్ తెలిపారు. ప్రముఖ హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని బ్యాడ్మింటన్, జిమ్నాస్టిక్స్, స్విమ్మింగ్, బాక్సింగ్, రెజ్లింగ్, కబడ్డీ, హ్యాండ్ బాల్, అథ్లెటిక్స్, బాస్కెట్ బాల్ క్రీడలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ క్రీడా పోటీలలో పాల్గొనుటకు హనుమకొండ జిల్లాలోని ఉత్సాహవంతులైన క్రీడాకారులు జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం హనుమకొండలో 29న ఉదయం 10గంటలకు తమ పేర్లను నమోదు చేసుకోవలసినదిగా సూచించారు. పేర్లను ఉచితంగా నమోదు చేసుకోబడునని, పోటీలలో పాల్గొను క్రీడాకారులు తమ వెంట ఆధార్ కార్డును తీసుకురావాలని సూచించారు.

# సెకండ్ ఏఎన్ఎంలను క్రమబద్ధీకరించాలి

## ములుగు కలెక్టరేట్ ఎదుట నిరవధిక సమ్మె

## మద్దతు తెలిపిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు




**వరంగల్ వాయిస్, ములుగు :** జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం సమీపంలో పోస్టాఫీస్ దగ్గర సెకండ్ ఏఎన్ఎంల అసోసియేషన్, ఏఐటీయూసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా, 12రోజుల నుంచి జరుగుతున్న నిరసనలో భాగంగా శనివారం ములుగు జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బట్ట మురళీకృష్ణ, ఉపాధ్యక్షుడు మంచెర్ల నాగేశ్వరరావుతోపాటు బీసీ సంక్షేమ సంఘం నాయకులు నిరసనలో కార్యక్రమంలో పాల్గొని సంఘీభావం తెలియజేశారు. అనంతరం ములుగు జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బట్ట మురళీకృష్ణ మాట్లాడుతూ 2019లో వచ్చిన కరోనా రక్కసి సమయంలో సెకండ్ ఏఎన్ఎంల పాత్ర చాలా అద్భుతమైనదన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో సెకండ్ ఏఎన్ఎంలు గ్రామ గ్రామం తిరుగుతూ కరోనా టెస్టులు చేసుకుంటూ తమ ప్రాణాలను ప్రాణంగా పెట్టి ఉద్యోగాన్ని నిర్వర్తించారని వారికి ధన్యవాదాలు తెలిపారు. రెండో ఏఎన్ఎంలుగా 16సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాలలో పోలియో చుక్కలతో ప్రారంభించి, అనేకమైన ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహిస్తూ, అభద్రతకు గురవుతున్న సందర్భంలో ప్రభుత్వం స్పందించి రెగ్యులర్ చేయాలని మురళీకృష్ణ డిమాండ్ చేశారు. ఓవైపు రెగ్యులర్ కోసం వారు పోరాటం చేస్తూ ఉంటే, కొత్త నోటిఫికేషన్ విడుదల చేసి వారిని ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం యూత్ అధ్యక్షుడు తోటకూరి శ్రీకాంత్, బీసీ సీనియర్ నాయకులు గార ఆనంద్, మాటూరి ఏడుకొండలు, ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇందారపు మహేష్, తదితరులు పాల్గొన్నారు.

శనివారం 26, ఆగస్టు 2023
www.warangalvoice.net

# ఓటు హక్కు విశిష్టతను తెలపాలి

## కలెక్టర్ కె.శశాంక



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** స్వీప్ కార్యక్రమాలు ఓటు హక్కు విశిష్టతను తెలిపేలా ప్రణాళికా బద్ధంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. శనివారం ఐడీఓసీలోని కలెక్టర్ సమావేశ మందిరంలో ఓటు హక్కుపై అవగాహన పొందేందుకు, అధికంగా యువత ఓటు నమోదుకు చేపట్టవలసిన స్వీప్ కార్యక్రమాలపై ఎన్నికల విభాగపు అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హైస్కూల్స్, జూనియర్ కళాశాలలను ప్రధానంగా తీసుకోవాలని, లిటరసీ క్లబ్ లు ఏర్పాటు చేయాలన్నారు. కళాశాలలో ఆసక్తి కనబరిచిన వారిని గుర్తించి ఆర్గనైజర్స్ గా నియమించుకోవాలన్నారు. విస్తృతంగా సమావేశాలు ఏర్పాటు చేసి డిబేట్ క్యాంపటిషన్స్, వ్యాస రచన వంటి పోటీలు నిర్వహించాలన్నారు. స్వీప్ కార్యక్రమాలపై ఏర్పాటు చేసే సమావేశాలకు బ్రాండ్ అంబాసిడర్లను ఆహ్వానిస్తున్నందున సుమారు వెయ్యి మంది పైగా హాజరయ్యేలా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. వీడియో, ఫొటోలు తీయించి డాక్యుమెంటరీ చేయించి ప్రచారానికి వినియోగించాలన్నారు. ప్రధానంగా జాతీయ క్రీడా దినోత్సవం వంటి కార్యక్రమంలో పీఈటీలు పాల్గొంటున్నందున జిల్లా యువజన, క్రీడల అధికారి సహకారంతో 18సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహిస్తారని, ఈ సందర్భంగా సభను వినియోగించుకొని స్వీప్ కార్యకలాపాల గురించి తెలియజేయాలన్నారు. సెప్టెంబర్ 23న జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమంలో చెవిటి, మూగ దివ్యాంగులతో వినూత్నంగా కార్యక్రమం చేపట్టి ఓటుహక్కు విశిష్టత తెలియజేస్తూ స్వీప్ కార్యకలాపాలను విస్తృత పరచాలన్నారు. ప్రతి విద్యా సంస్థకు ఒకరోజు కేటాయించి ఓటు హక్కు కోసం ఫారం 6, 7, 8లపై అవగాహన పరచాలన్నారు. నియోజకవర్గ స్థాయిలో అత్యధికంగా యువత పాల్గొనే విధంగా టీఎస్ఎస్ కళాకారులతో కార్యక్రమాలను చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డీఓ (ఈ.ఆర్.ఓ.)లు, స్వీప్ నోడల్ అధికారి సన్యాసయ్య, తహసీల్దార్ (ఏఈఆర్ఓ)లు పాల్గొన్నారు.

## మూలా నక్షత్ర చండీ హెూమం



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** నగరంలోని కాశీ విశ్వేశ్వర దేవాలయంలో శనివారం శ్రావణమాస సందర్భాన్ని పురస్కరించుకొని మూలా నక్షత్ర చండీ హెూమాన్ని ఘనంగా నిర్వహించారు. పూజల్లో బయ్యాస్వామి మాజీ కార్పొరేటర్, ఓరుగంటి కొమురయ్య, బొమ్మగాని క్రిష్ణమూర్తి, కుసుమ దయాసాగర్, జంగం రాజు, నీల్ కుమార్, కుంటపెల్లి ఉమాశంకర్, పురం రాంబాబు, వాసం సారంగపాణి, పోలీస్ విఠల్, తౌటం సారంగపాణి, బాలాజి, కల్వచర్ల సుభాష్, మిడుతనపెల్లి సతీష్, ఆలయ అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షుడు గుండేటి నరేంద్రకుమార్, 20వ డివిజన్ కార్పరేటర్ గోనె జగదీశ్వర్, బోడకుంట్ల వైకుంఠం, ముచ్చర్ల ప్రభాకర్ పాల్గొన్నారు.

## వీరులకు వందనం




**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరంలోని రంగశాయిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో వీరులకు వందనం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. వీరులకు వందనం కార్యక్రమంలో భాగంగా నేడు కళాశాల ఆవరణంలో ఇండో టిబెటియన్ బార్డర్ ప్రొడక్షన్ ఫోర్స్, ఇండియన్ ఆర్మీలో వివిధ సేవలు అందించిన బోల్లెపెల్లి రాజు, పూల గంధం అశోక్ కుమార్ లను ఘనంగా సన్మానించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం సేవలను పలువురు కొనియాడి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వాల్య నాయక్, అధ్యాపక బృందం శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, రహీముద్దీన్, సోమయ్య, సుధాకర్, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ



**వరంగల్ వాయిస్, దేవరుప్పుల :** మండలంలోని సీతారాంపురం, ధర్మా గడ్డ తండా గ్రామాల్లో ఇటీవల వివాహం జరిగిన ఆడబిడ్డల కుటుంబాలకు మంజూరైన కళ్యాణ లక్ష్మీ చెక్కులు మంజూరు కాగా పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు లబ్ధిదారులైన మొల్కాపురం వీరమ్మ, బానోత్ యాకమ్మల ఇంటికి స్వయంగా వెళ్లి చెక్కు అందజేశారు. అనంతరం ధర్మగడ్డ తండా గ్రామంలో కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సీతారాంపురం సర్పంచ్ రెడ్డిరాజుల రమేష్, ధర్మాగడ్డ తండా సర్పంచ్ గూగులోత్ సునీత, ఆంజనేయులు, గ్రామ పార్టీ అధ్యక్షుడు బస్వ వెంకన్న, బీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి పైడ్ల రవి, నాయకులు మచ్చ గిరి, ప్రభాకర్, మాతృ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్స్ డిమాండ్స్ పరిష్కరించాలి



**వరంగల్ వాయిస్, మహాదేవపూర్ :** స్థానిక మండల తహసీల్దార్ ఆఫీస్ ముందు తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ధర్నా చేసి తహసీల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఆశా వర్కర్స్ కాళేశ్వరం పీహెచ్ సీ అధ్యక్షురాలు శైలజ, అంబట్ పల్లి పీహెచ్ సీ అధ్యక్షురాలు నాగలక్ష్మి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఆడప సంతోష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లు గత 18 సంవత్సరాలుగా పనిచేస్తున్నారని, ఆశా వర్కర్లలో ఏఎన్ఎం చేసిన వారిని గుర్తించి ఏఎన్ఎంలుగా తీసుకోవాలని, ఆశా వర్కర్లకు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, హెల్త్ కార్డులు, ప్రమాద బీమా సౌకర్యం రూ. 25లక్షలు ఇవ్వాలని, తదితర డిమాండ్లన్నీ కూడా తక్షణమే పరిష్కరించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని అన్నారు. లేకుంటే భూపాలపల్లి జయశంకర్ జిల్లాలో పనిచేస్తున్న ఆశా వర్కర్ల అందరిని సమీకరించి పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని జిల్లా అధికారులను, ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ రుద్ర, మాధవి, శైలజ, శ్రీలత, సుశీల, ప్రేమలత, సుజాత, సరస్వతి, సమ్మక్క, తిరుపతమ్మ, యశోద, స్వప్న, నిర్మల, మల్లేశ్వరి, రాధికా పాల్గొన్నారు.

## మరిపెడలో కోటి వృక్షార్చన



**వరంగల్ వాయిస్, మరిపెడ:** స్వతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు వేడుకల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా కోటి వృక్షార్చన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం మరిపెడ మండలం గిరిపురం గ్రామంలో ఎంపీపీ గుగులోతు అరుణా రాంబాబు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గాదె అశోక్ రెడ్డి ప్రత్యేక అధికారి సుధాకర్, ఎంపీడీవో కేలోతు ధన్సింగ్, ఏపీవో మంగమ్మ, బీఆర్ఎస్ నాయకులు శాస్త్రి, గ్రామ సర్పంచ్ జనార్ధన్, ఉప సర్పంచ్ సుమలత సురేష్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రదీప్ రావు



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ కు చెందిన వంగరి భాస్కర్ కూతురు ఆడెపు కుమారస్వామి కుమారుడి వివాహ వేడుకలో బీజేపీ రాష్ట్ర నాయకుడు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వంగరి పరపతి సంఘం అధ్యక్షుడు వంగరి జయప్రకాష్, ఆడెపు రమేష్, కొమాకుల నాగరాజు, మంద శ్రీనివాస్, మాచర్ల చిన్నారావు, మాచర్ల దీన్ దయాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం




**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరంలోని 41వ డివిజన్ లో శనివారం మథర్ థెరిస్సా జయంతి సందర్భంగా కాశి కుంట వర్షపు ముంపు ప్రాంతంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచి, ఉచిత వైద్య శిబిరం డాక్టర్ కోట యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 41వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్ విచ్చేసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ఉచితంగా వైద్యం, మందులు అందిస్తున్నారని, డివిజన్ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విశిష్ట అతిథి డాక్టర్ అన్వేష్ అనంతుల పర్యవేక్షణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షుడు ఈదుల రమేష్, ఈదుల భిక్షపతి, మంద సతీష్, మాచర్ల సాంబయ్య, మహిళ నాయకులు రాధిక, మైనార్టీ నాయకులు మహమ్మద్ ఫకీర్, బీఆర్ఎస్ నాయకులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# తగ్గేదే లే..




**బన్నీకి అవార్డుతో కుటుంబంలో ఆనందం**

**అల్లువారింట మొదలైన సంబరాలు**

జాతీయ ఉత్తమ నటుడు అవార్డు రావడంతో అల్లు వారింట సంబురాలు మొదలయ్యాయి. దశాబ్దాల చరిత్ర కలిగిన తెలుగు సినిమాలో తొలి నేషనల్ అవార్డు అందుకున్న హీరో బన్నీ కావడంతో అభిమానులు సంబురాలు చేసుకుంటున్నారు. పుష్ప రాజ్‌గా ఏడాదినర్ధం కిందట ఇండియా బాక్సాఫీస్‌ను ఊపేసి.. ఇప్పుడు ఇండియా మొత్తం తనవైపు చూసేలా చేసుకున్నాడు. ఈయన హీరో ఏంట్రా అనే స్థాయి నుంచి హీరో అంటే బన్నీ రా అనే స్థాయికి రావడం, ఇప్పుడు ఏకంగా నేషనల్ అవార్డు గెలుచుకోవడం ఆయన పట్టుదల, శ్రమకు నిదర్శనం. ఇక సోషల్ మీడియాలో బన్నీపై ప్రశంసల ప్రవాహం కొనసాగుతుంది. సినీ ప్రముఖులు సహా రాజకీయ నాయకులు బన్నీపై పొగడ్తల వర్షం కురిపిస్తున్నారు. క ఇదిలా ఉంటే తాజాగా బన్నీ తన ఇంట్లో ప్రైవేట్ పార్టీని ఏర్పాడు చేశాడు.బన్నీకు జాతీయ అవార్డు తెచ్చిపెట్టిన పుష్ప థీమ్‌తో ఈ పార్టీ జరిగింది. గంధపు చెక్కల లారీ, పుష్పలో బన్నీ వాడిన గొడ్డలి, తగ్గేదేలే అంటూ పుష్ప థీమ్‌ను పార్టీలో ప్రదర్శించారు. ప్రస్తుతం ఈ పార్టీకి సంబంధించిన కొన్ని ఫోటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. సుకుమార్ దర్శకత్వం వహించిన పుష్ప సినిమా బాక్సాఫీస్ నెలకొల్పిన రికార్డులు అన్నీ ఇన్నీ కాదు. అసలెలాంటి ప్రమోషన్‌లు చేయకుండా హిందీలో వంద కోట్లు కొల్లగొట్టి బన్నీకు నార్త్‌లో తిరుగులేని క్రేజ్‌ను సంపాదించిపెట్టింది. ఇంకా రిలీజ్ డేటు కూడా ఖరారు కానీ పుష్ప-2 పై ప్రేక్షకుల్లో మాములు అంచనాల్లేవు. బన్నీ ఈ సారి వెయ్యి కోట్లు కొల్లగొట్టడం పక్కా అని ఫ్యాన్స్ ధీమాగా ఉన్నారు.

## ఆలస్యంగా బన్నీకి రామ్ చరణ్ విషెస్

### నేటిజన్ల ట్రోల్స్‌పై మండిపడ్డ అభిమానులు

ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్‌కు ఉత్తమ నటుడిగా జాతీయ అవార్డు వరించిన సందర్భంగా టాలీవుడ్ స్టార్స్ నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. చిరంజీవి, రాజమౌళి,



తారక్, త్రివిక్రమ్‌లతోపాటు పలువురు సెలబ్రిటీలు తమదైన శైలిలో బన్నీకి విష్ చేశారు. రామ్‌చరణ్ కాస్త ఆలస్యంగా శుక్రవారం మధ్యాహ్నం శుభాకాంక్షలు చెప్పారు. అంతే కాదు భార్య ఉపాసనతో కలిసి స్పెషల్‌గా ఒక గిఫ్ట్, పుష్పగుచ్ఛాన్ని పంపారు. దాంతోపాటు ఓ గ్రీటింగ్ కార్డును షేర్ చేశారు. 'డియర్ బన్నీ కంగ్రాట్స్.. నిన్ను చూస్తుంటే ఎంతో గర్వంగా ఉంది.. ఇలాంటివి ఇంకా ఎన్నో నిన్ను వరిస్తాయి. అందుకు నీవు అర్హుడివి కూడా..' అని ఉపాసన రాసుకొచ్చారు. దీంతో అల్లు అర్జున్ కాస్త ఎమోషన్ అయ్యారు. 'థ్యాంక్యూ సో మచ్ అని చెప్పి టచ్ చేశారు' అని రిప్లై ఇచ్చారు. ఇదంతా అల్లు అర్జున్ ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో షేర్ చేశారు. అవార్డు ప్రకటించిన వెంటనే బన్నీకి విషెస్ చెప్పలేదని, కనీసం ట్వీట్ చేయలేదని లేట్ విషెస్ ఎందుకు? ఇద్దరి మధ్య ఏదో గ్యాప్ ఉందని  కొందరు నెటిజన్లు సోషల్ మీడియాలో కామెంట్లు పెడుతున్నారు. తాజాగా రామ్‌చరణ్, ఉపాసన గిఫ్ట్ పంపి విష్ చేయడం, దానికి బన్నీ ఎమోషన్ కావడం చూసి చరణ్ -  బన్నీల మధ్య ఎలాంటి గ్యాప్ లేదని అభిమానులు ట్వీట్స్ చేస్తున్నారు. అంతే కాదు మరికొందరు అయితే గ్యాప్ అంటూ ట్రోల్ చేసే వారికి గట్టి కౌంటర్ ఇచ్చి పడేశారు.  'ట్వీట్ చేయకపోతే విష్ చేయనట్లేనా? విషయం తెలిసిన వెంటనే ఫోన్ చేసి శుభాకాంక్షలు చెప్పి ఉండొచ్చుగా' ఆ కోణంలో ఎందుకు ఆలోచించరు? ఇరు కుటుంబాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నాలు చేస్తారెందుకు... ఎవరు ఏమనుకున్నా.. వారంతా ఓ ఫ్యామిలీకి చెందినవారు. ట్రోల్ చేసినంత మాత్రాన వారి మధ్య బంధాలు బలహీనపడవు' అని ఓ నెటిజన్ కామెంట్ చేశాడు.

## శతాబ్దాల తెలుగువాళ్ల బాకీ ఇక చెల్లు: తనికెళ్ల

69వ జాతీయ పురస్కారాల్లో జాతీయ ఉత్తమ నటుడిగా అవార్డుకు ఎంపికైన ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్‌కు ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఇన్నేళ్ల తెలుగు సినిమా చరిత్రలో ఎవరూ సాధించిన లేని ఘనత బన్నీ సాధించాడని అభిమానులు, సినీ ప్రముఖులు ఆయనను అభినందిస్తున్నారు. ఈ నేపథ్యంలో విలక్షణ నటుడు తనికెళ్ల భరణి స్పందించారు. అల్లు అర్జున్‌ను తనదైన శైలిలో శుభాకాంక్షలు తెలిపారు.



**'అర్జునుడై గురిపెట్టెను.. అల్లు తన విల్లు... శతాబ్దాల తెలుగువాళ్ల బాకీ ఇక చెల్లు'** అని చెబుతూ ఓ వీడియో సోషల్ మీడియాలో షేర్ చేశారు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. అల్లు అర్జున్ 'పుష్ప' చిత్రం కోసం ఎంతగా కష్టపడ్డారో తెలిసిందే!. 'పుష్పరాజ్' పాత్ర కోసం తన యాస, భాష మొత్త మార్చుకున్నారు. తెరపై ఎప్పుడూ స్టైలిష్‌గా కనిపించే ఆయన డీగ్లామర్ పాత్రలో రగ్గడ్‌గా కనిపించారు. మొరటు మనిషిలా తయారు. తనదైన మేనరిజంతో ప్రేక్షకుల్ని అలరించారు. వీటన్నింటి ఫలితంగానే జాతీయ పురస్కారం దక్కిందని చిత్ర బృందం సంబరాలు చేసుకుంటోంది. సుకుమార్ ఈ ఇప్పుడు ఈ చిత్రానికి కొనసాగింపుగా 'పుష్ప -2' తెరకెక్కిస్తున్నారు. రష్మిక మందన్నా కథానాయుకా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది.



## మాస్ట్రోఆశిస్సులు ..



భారతీయ సినీ చరిత్రలోనే తన సంగీతంతో ఎంతోమంది కుర్రకారును ఒక ఊపు ఊపిన సంగీత దర్శకుడు దేవిశ్రీప్రసాద్ మ్యూజిక్ అంటే ప్రతి ఒక్కరికి ఎంతో ఇష్టం. నీకోసం, ఆనందం, ఖడ్గం, బొమ్మరిల్లు, నువ్వొస్తానంటే నేనొద్దంటానా, మన్మథుడు, ఆర్య, పుష్ప, వాల్తేరు వీరయ్య లాంటి ఎన్నో బ్లాక్‌బస్టర్ సినిమాలకు తన మ్యూజిక్ అందించారు. ఇక తాజాగా పుష్ప సినిమాకు ఉత్తమ సంగీత దర్శకుడిగా దేవిశ్రీప్రసాద్ నేషనల్ అవార్డు గెలుచుకున్నాడు. ఈ నేపథ్యంలో రీసెంట్‌గా చెన్నై వెళ్లిన దేవిశ్రీ తనకు సంగీత గురువైనా మ్యూజిక్ మ్యాస్ట్రో ఇళయరాజా ఆశీస్సులు తీసుకున్నాడు. ఈ విషయాన్ని దేవిశ్రీ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ అవుతుంది.

## నన్నూ ఆశీర్వించండి.. బ్రహ్మాజీ



సినిమాల్లో తనదైన శైలిలో హాస్యాన్ని పంచుతుంటారు నటుడు బ్రహ్మాజీ. అంతే కాదు సోషల్ మీడియాలోనూ అంతకుమించి హల్‌చల్ చేస్తూ వినోదాన్ని పంచుతుంటారు. తాజాగా ఆయన చేసిన ఓ పోస్ట్ నెటజన్లను కడుపుబ్బ నవ్విస్తోంది. ఇంతకీ ఆయన చేసిన ట్వీట్ ఏంటంటే.. సంగీత దర్శకుడు కీరవాణి , ఆయన కుమారుడు కాల భైరవకు జాతీయ అవార్డు రావడం వల్ల బ్రహ్మాజీని కూడా అభినందించాలట. ట్విట్టర్ వేదికగా ఆయన కోరికను బయటపెట్టారు. మా పక్కింట్లో ఒక ఆస్కార్ అవార్డు, రెండు జాతీయ అవార్డులు ఉన్నాయి.. అందుకే నన్ను అభినందించండి' అంటూ బ్రహ్మాజీ చేసిన ట్వీట్ ప్రస్తుతం అందరినీ ఆకట్టుకుంటోంది. దీనిపై నెటిజన్లు సరదాగా కామెంట్లు పెడుతున్నారు. 'మీ పక్కింట్లో ఉంటున్న అవార్డు విజేతలకు శుభాకాంక్షలు అని ఒకరు కామెంట్ చేస్తే 'ఉత్తమ పక్కింటి వ్యక్తి' అవార్డును మీకే ఇస్తామంటూ మరొకరు కామెంట్ చేశారు. ఆర్‌ఆర్‌ఆర్ చిత్రానికిగానూ ఉత్తమ నేపథ్య సంగీతానికి కీరవాణికి, ఉత్తమ గాయకుడిగా కాలభైరవకు  జాతీయ అవార్డులు వచ్చిన సంగతి తెలిసిందే!

# పుర ప్రజలకు గ్రామదేవతల దీవెనలు

**ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**

**కన్నుల పండువగా పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన**



**వరంగల్ వాయిస్, కాజీపేట :** కాజీపేట పట్టణం 47 డివిజన్ లోని ఇంపీరియల్ కాలనీలో శనివారం నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ప్రభుత్వ చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు రామకృష్ణ శర్మ వేద పండితుల సమక్షంలో అమ్మవారి ప్రతిష్టాపన కార్యక్రమాన్ని కన్నుల పండువగా పూర్తి చేశారు. అనంతరం చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ గ్రామ దేవతలతోనే ప్రజలు సుఖ సంతోషాలతో జీవిస్తారన్నారు. తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలో అన్ని మతాలకు, అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తోందన్నారు. రానున్న ఎన్నికల్లో మరోసారి తనను ఆశీర్వదించాలని కోరారు. పార్టీలకు అతీతంగా, ప్రజల సమస్యలు తన దృష్టికి తీసుకురావాలని, వెంటనే వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అన్నారు. అంతకుముందు కాలనీవాసులు, మహిళలు చీఫ్ దాస్యం వినయ్ భాస్కర్ కి మంగళహారతులు, మేల తాళాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో 47 డివిజన్ కార్పొరేటర్ సంకు నర్సింగరావు, 60వ డివిజన్ కార్పొరేటర్ అభినవ భాస్కర్, కాలనీ సెక్రటరీ బొట్టు రాజు, దువ్వ కనకరాజు, తండమల్ల వేణు, ప్రసాద్, రాజేశ్వరరావు, భిక్షపతి రంగయ్య, బీఆర్ ఎస్ నాయకులు నార్లగిరి రమేష్, ఎండి సోనీ, మర్యాల కృష్ణ, సిరిల్ లారెన్స్, మైలారం శంకర్, గోవర్ధన్, జేరిపోతుల వెంకన్న, బుషపాక శ్రీనివాస్, గబ్బేట శ్రీనివాస్ కాలనీవాసులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగంలోకి డ్రోన్లు..

## మరిపెడ రైతు ప్రయోగం



**వరంగల్ వాయిస్, మరిపెడ :** వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. పొలం దున్నడం, వరి నాట్లు వేయడం, నూర్పిడి తదితర పనులకు యంత్రాలను ఉపయోగిస్తున్నారు. తాజాగా రైతులకు మరింత ప్రయోజనం కలిగించేలా... డ్రోన్లు రంగంలోకి దిగాయి. పంట చేలో పురుగు మందులను పిచికారీకి డ్రోన్లను ఉపయోగిస్తున్నారు. ఈ విధానం విదేశాల్లో ఇప్పటికే అందుబాటులో ఉండగా.. ఇప్పుడిప్పుడే మన దగ్గర కూడా విస్తరిస్తోంది. పురుగు మందుల పిచికారీకి డ్రోన్లను ఉపయోగించడం మొదలైంది. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని గిరిపురం గ్రామంలో ఓ రైతుకు చెందిన పంట చేలకు డ్రోన్ సహాయంతో పురుగుల మందు చల్లించారు. డ్రోన్ ద్వారా పురుగు మందు పిచికారీని రైతులు ఆసక్తిగా తిలకించారు. మరిపెడ పట్టణానికి చెందిన యువకుడు డ్రోన్ ను సుమారు రూ.5 లక్షలకు కొనుగోలు చేశాడు. గ్రామాల్లో కూలీలు దొరక్కుండా ఇబ్బందులు పడుతున్నా రైతుల పొలాల్లో పిచికారి చేస్తున్నారు. ఎకరానికి 10 లీటర్ల మందు స్ప్రే చేసేందుకు రూ.400 నుంచి రూ.500 వరకు చార్జీ తీసుకుంటున్నారు. ఒక్కో ఎకరానికి 6 లేదా 7 నిమిషాల్లో మందు స్ప్రే చేయడం పూర్తవుతోంది.

# సెప్టెంబర్ 19 వరకు ఓటరు నమోదు

**అక్టోబర్ ఒకటి నాటికి 18 ఏండ్లు నిండిన వారు అర్హులు**

**పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక క్యాంపులు**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** అక్టోబర్ ఒకటి నాటికి 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పిలుపునిచ్చారు. శనివారం స్వీప్ ఓటరు నమోదు, ఓటు హక్కు, ఈవీఎంల వినియోగంపై జిల్లాలోని వివిధ కళాశాలల యువతకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులు సెప్టెంబర్ 19 వరకు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. అదే విధంగా ఓటురుగా నమోదైన ప్రతి ఒక్కరూ కచ్చితంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ప్రత్యేక కాంపెయిన్లో భాగంగా ఈ నెల 26, 27 వచ్చే నెల 2, 3 తేదీల్లో అన్ని పోలింగ్ కేంద్రాల్లో బూత్ స్థాయి అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. అర్హులైన ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్థానిక బిఎల్ఓలు, %జశీవతీం.వఎఱ.స్త్రశీజ.ఱఅ% వెబ్ సైట్, ఓటర్ హెల్ప్ లైన్ మొబైల్ యాప్ ద్వారానైనా ఫారం 6 పూర్తి చేసి పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. అదే విధంగా ఓటరు జాబితాలో సవరణలు ఉంటే ఫారం 8ని పూర్తి చేయాలన్నారు. స్మార్ట్ ఫోన్స్ అందుబాటులో ఉన్న యువత ఆన్ లైన్ లో దరఖాస్తుకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఓటరు నమోదుకు సంబంధించి సమస్యలు సూచనలు సలహాలు ఉంటే తమకు తెలియజేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈవీఎంలపై యువతకు అవగాహన కల్పించారు. జిల్లోల్లో చేపడుతున్న ఓటరు నమోదు, ఓటు హక్కు వినియోగ అవగాహనా కార్యక్రమాలను ట్విట్టర్, ఫేస్ బుక్, , ఇంస్టాగ్రామ్, యూట్యూబ్ ద్వారా జిల్లా యంత్రాంగం ప్రచారం కలిపిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మహేందర్ జీ, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, పరిశ్రమల శాఖా జీఎం హరి ప్రసాద్, జిల్లాలోని వివిధ కళాశాలల విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఆత్మగౌరవ పోరాటానికి ఓరుగల్లు సిద్ధం

## బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేశ్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** బీసీల ఆత్మగౌరవ పోరాటానికి ఓరుగల్లు సిద్ధంగా ఉందని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేశ్ పేర్కొన్నారు. శనివారం పోచమ్మ మైదాన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీల ఆత్మగౌరవ ప్రతీకగా నిర్వహిస్తున్న ఓరుగల్లు బీసీ రాజ్యాధికార గర్జన కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ ప్రతినిధులు, ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రస్తుత, మాజీ స్థానిక సంస్థల నాయకులు, అన్ని బీసీ కులాల ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో విచ్చేస్తున్నారని ప్రకటించారు. ఈ సమావేశం ద్వారా ప్రధాన పార్టీల్లో బీసీలకు జరుగుతున్న అవమానాలు, వివక్షను కట్టడి చేసి, బీసీల రాజకీయ నిర్మాణాన్ని బలోపేతం చేయనున్నామన్నారు. బీసీలకు రాజకీయంగా కొనసాగుతున్న అవమానాలు, వివక్షను దూరం చేయడానికి బీసీల రాజకీయ పునరేకీకరణ చేసి బీసీలను బలమైన రాజకీయ శక్తి కేంద్రంగా తీర్చి దిద్దేందుకు బీసీ రాజ్యాధికార గర్జన వేదిక అవుతుందన్నారు. ఈ మీడియా సమావేశంలో ఓరుగల్లు బీసీ రాజ్యాధికార గర్జన ఆహ్వాన కమిటీ చైర్మన్ ధర్మపురి రామారావు, సాంబరాజు ప్రభాకర్, అనిల్ చింతల, నాయిని భరత్, ఆడెపు నగేష్ నేత, దాసు నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో శారీరక, మానసికోల్లాసం

**అడిషనల్ కలెక్టర్ సీహెచ్ మహేందర్ జీ**



**వరంగల్ వాయిస్, ధర్మసాగర్ :** క్రీడలు మానసిక ఉల్లాసం తోపాటు శారీరిక దృఢత్వం, మంచి ఆయురారోగ్యాలు అందిస్తాయని అడిషనల్ కలెక్టర్ సీహెచ్ మహేందర్ జి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈశ ఫౌండేషన్ నిర్వహిస్తున్న 15వ గ్రామోత్సవ క్రీడలను క్రీడాకారులు, వలంటీర్ల ఉత్సాహం నడుమ ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా గ్రామీణ క్రీడలను నిర్వహించాలనే ద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషకరమన్నారు. దానిని ఈశా ఫౌండేషన్ పర్యవేక్షణలో నిర్వహించడం చాలా శుభదాయరమని అన్నారు. ఏది ఏమైనప్పటికీ ఇలాంటి కార్యక్రమాలు చేయడం ద్వారా ప్రజలు నేహభావంతో పాటు శారీరిక దృఢత్వాన్ని పెంపొందించుకొని ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ప్రతి మనిషికి జయాపజేయాలన్నది సహజమని, వాటిని అధిగమించడంతో జీవితాల్లో వచ్చే సుఖ సంతోషాలను ఎదుర్కోవడానికి వీలుంటుందన్నారు. ఈ గ్రామీణ క్రీడలకు ఈశ వలంటీర్లు అన్నీ ఏర్పాటు చేశారన్నారు. మొదటి రోజున పురుషులకు వాలీ బాల్, మహిళలకు త్రో బాల్ విభాగంలో క్రీడలు జరగగా, త్రో బాల్ విభాగంలో 16జట్లు, వాలీ బాల్ విభాగంలో 25జట్లు నమోదు చేసుకున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆసనాల శ్రీనివాస్, సీఐ శ్రీధర్ రావు, ధర్మ సాగర్ తహశీల్దారు సదానందం, ఎంపీడీఓ జవహర్ రెడ్డి, హనుమకొండ డీఐఈఓ అజ్మీరా గోపాల్, ఎన్ హెచ్ఆర్సీ డబ్లూఈఓ ఉపాధ్యక్షుడు లయన్ రాజేష్ మంత, ధర్మసాగర్ జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు సుమా దేవి, నిర్వహణ కార్యదర్శి ప్రభాకర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఐఐటీ విద్యార్థిని అభినందించిన వన్నాల వెంకట్ రమణ




**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గ పరిధి కాశీబుగ్గలోని గుడి బడిలో 10వ తరగతి చదువుకున్న గుడిమే అక్షితకు ఐఐటీలో సీట్ రావడంతో శనివారం వీఏకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారి తల్లి తండ్రులు గుడిమే శ్రీవిద్య, చంద్రమౌళికి యూపీ ఎమ్మెల్యే సంజీవ్ అగర్వాల్ జి, డాక్టర్ వన్నాల వెంకటరమణ చేతుల మీదుగా రూ.20వేల చెక్ ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వన్నాలతో పాటు బీజేపీ సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, జిల్లా ఐటీ అండ్ సోషల్ మీడియా కన్వీనర్ ఆడేపు వెంకటేష్ ,సుతారి గోపి, జిల్లా ఉపధ్యక్షుడు పిట్టల కిరణ్, రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ అపురూప రజనీష్ నేత, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ గోవింద్ సింగ్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com